ప్రజాశక్తి
మంగళవారం 17 జనవరి 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

కృష్ణాజిల్లా లంకపల్లిలో కోడిపందేల దృశ్యం; ఎక్కువ పందేలు గెలిచిన వ్యక్తి బహుమతిగా ఇచ్చిన కారు; పందేలు చూసేందుకు వచ్చిన వారి వాహనాలు

కో ఢీ

- యథేచ్ఛగా కోడి పందేలు, జూద క్రీడలు
- పేకాట శిబిరం వద్ద వ్యక్తి హత్య
- పలుచోట్ల పందెం రాయుళ్ల కుమ్ములాటలు
- చేతులుమారిన నగదు రూ. 650 కోట్లు
- ఏరులైపారిన మద్యం

సంక్రాంతి పండుగ నేపథ్యంలో సంప్రదాయం పేరుతో ఓవైపు భారీగా కోడి పందేలు, జూద క్రీడలు సాగుతుండగా, మరోవైపు ప్రజా సంఘాల ఆధ్వర్యాన క్రీడా పోటీలు, ఆటా పాటా సాంస్కృతిక ప్రదర్శనలు సాగాయి. జూద క్రీడలు, కోడి పందేలాల్లో రూ.650 కోట్ల వరకు చేతులు మారినట్లుగా అంచనా. కోట్లాది రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా పందేలు కాస్తూ...మంత్రులు, ఎంఎల్ఎలే పందేలకు నేతృత్వం వహిస్తూ ప్రజలకు చెడు మార్గాలవైపునకు ప్రోత్సహిస్తుండగా, ప్రజలు చెడు వ్యవసాలవైపు మళ్లకుండా సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ తదితర ప్రజాసంఘాలు క్రీడాపోటీలు ఆటాపాటా వంటివి నిర్వహిస్తున్నాయి. జూదక్రీడల్లో ఎన్నో కుటుంబాల వారు లక్షలాది రూపాయలు పోగొట్టుకుని రోడ్డుపడే పరిస్థితి నెలకొనగా, 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో ప్రజా సంఘాలు నిర్వహించిన పోటీల్లో వేలాది మంది భాగస్వాములై ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ నగరంతోపాటు తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, వత్సవాయి, కృష్ణాజిల్లా పెనమలూరు, గన్నవరం, ఉంగుటూరు, ఉయ్యూరు, బంటుమిల్లి, కంకిపాడు మండలాల్లో ప్రజాసంఘాలు, సిపిఎం ఆధ్వర్యాన ఆటల పోటీలు ఘనంగా జరిగాయి.

వార్తలు లోపలి పేజీల్లో

ప్రజా సంఘాల క్రీడా సంబరాలు

విజయవాడ న్యూ ఆర్ఆర్ పేటలో జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న సిహెచ్.బాబూరావు తదితరులు

కృష్ణాజిల్లా యనమలకుదురులో జరిగిన ఆటల పోటీల్లో బహుమతులు అందిస్తున్న ఎస్ఐ అర్జునరావు, పిఎన్ఎం నాయకులు షేక్ ఖాసీ తదితరులు

ముగిసిన తంబి తిరునాళ్ల మహోత్సవాలు

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద అవుటపల్లిలో మూడు రోజులపాటు పెద్దఎత్తున జరిగిన జోసఫ్ తంబి తిరునాళ్ల మహోత్సవాలు సోమవారం తెల్లవారుజాముతో ముగిసాయి. ముందుగా బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర గురువులు రెక్టర్ ఫాదర్ సుధాకర్ లారెన్స్ దివ్యబలి పూజను సమర్పించారు. పూజాబలిలో రెవరెండ్ ఫాదర్ గోపు ప్రవీణ్ మాట్లాడుతూ తంబిగారి జీవితం నుండి ప్రధానంగా మూడు విషయాల్లో నేర్చుకోవాలన్నారు. క్రీస్తును స్ఫూర్తిగా తీసుకుని కష్టాలను, బాధలను, శ్రమలను ఓర్పుతో ఎదుర్కోవాలన్నారు. కీస్తుపై ప్రేమ, విశ్వాసం కలిగి ఉండాలన్నారు. తంబి జీవితం ప్రార్థనాపూర్వకంగా సాగిందన్నారు. ప్రజల పట్ల వినయంతో మెలగాలని, తప్పులు చేయకుండా ఆత్మపరిశీలన చేసుకోవాలని, ఇందుకు హదయ పరివర్తన ఎంతో అవసరమని అన్నారున. తంబి దేవుని దయను ప్రజలందరికీ పంచారని, ఈనేపథ్యంలో మన ఇతరులను దయతో ప్రేమించాలని అన్నారు. తన సేవాపూరిత జీవితం ద్వారా తండి అందరికీ ఆదర్శంగా (మిగతా 6లో)

ఇన్చార్జి కమిషనర్‌తో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, దుర్గారావు

విధి నిర్వహణలో మున్సిపల్ కార్మికుడు మృతి

- న్యాయం కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన కార్మికుల ఆందోళన
- అధికారుల హామీతో విరమణ

వార్త 6 పేజీలో

ప్రముఖ పారిశ్రామికవేత్త వాసిరెడ్డి కృష్ణమూర్తి కన్నుమూత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వాసిరెడ్డి కృష్ణమూర్తి అనారోగ్యంతో కన్నుమూశారు. గుంటూరుజిల్లా మంగళగిరి ఎల్ఇపిఎల్ భవన సముదాయంలో ఆయన పార్థీవ దేహానికి కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఘన నివాళులర్పించారు. ఆయన 1960వ దశకంలో విజయవాడకు చలువ యంత్రాలను తీసుకొచ్చారు. యానాంలో చలువ యంత్రాల తయారీ పరిశ్రమను స్థాపించారని కృష్ణమూర్తి కుమారుడు నాగార్జున చెప్పారు. కమ్యూనిస్టు, అభ్యుదయ భావాలను అందిపుచ్చుకున్న కృష్ణమూర్తి...నాస్తికుడిగానే జీవించారు. సిపిఎం, సిపిఐలతో ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. ఆయన చివరి కోరికమేరకు కృష్ణమూర్తి పార్థీవ దేహాన్ని విజయవాడలోని సిద్ధార్థ ఆస్పత్రికి అందజేశారు.



సిపిఎం నేత సిహెచ్.బాబూరావు సంతాపం

వాసిరెడ్డి కృష్ణమూర్తి మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కృష్ణమూర్తి కమ్యూనిస్టు ఉద్యమాలకు చోదోడువాదోడుగా ఉండేవారని, అభ్యుదయ భావాలను జీవించారని గుర్తుచేశారు.

కేశినేని నాని వ్యాఖ్యలతో

టిడిపిలో కలవరం

- చిన్నికేకాదు సెక్స్‌రాకెట్, కాల్‌మనీ, ల్యాండ్ మాఫియాలకు మద్దతివ్వబోనని ప్రకటన

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ నాని టిడిపిపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఆయన వ్యాఖ్యలు టిడిపి నేతలను ఇరకాటంలోకి నెడుతోంది. తన సోదరుడు కేశినేని చిన్నికి పార్టీ టికెట్ ఇస్తే తాను మద్దుతు ఇవ్వనని తేల్చిచెప్పారు. చిన్నితోపాటు మరో ముగ్గురు పార్టీలో చీడ పురుగులు ఉన్నారని వ్యాఖ్యానించటం హాట్ టాపిక్ గా మారింది. త్యాగాలకు అందరూ సిద్ధంకావాలని, టిడిపి ప్రక్షాళన కావాలన్నదే తన అభిమతమని నాని ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు ఖంగుతిన్నారు. నందిగామలో ఇటీవల వైసిపి నుండి బయటకు వచ్చిన నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం, వైసిపి సీనియర్ నాయకులు నర్వనేని మురళిలతో ఎంపి నాని భేటీ కావటం ప్రాధాన్యత సంతరించుకుంది. నందిగామలో ఆదివారం కౌన్సిలర్ కొంగర శ్రీకాంత్ తండ్రి కాలేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఎంపి కేశినేని నాని, టిడిపి విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ హాజరయ్యారు. రఘురామ్ సమక్షంలో పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు నాని సమాధానమిస్తూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. నాని మాట్లాడుతూ టిడిపి ప్రక్షాళన కావాలన్నదే తన కోరికని, కేశినేని చిన్నియే కాదు, మరో ముగ్గురు వ్యక్తులకు టికెట్ ఇస్తే తమ మద్దతు ఉండదని తేల్చిచెప్పారు. తనకో క్లారిటీ ఉందని, అవినీతి, అక్రమాల కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, తన జీవితంలో ఎవరిని మోసం చేయలేదని తెలిపారు. తనకంటే చిన్ని యాక్టివ్‌గా ఉంటే మంచిదేనని, ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉందని, చార్లెస్ శోభరాజ్, దావూద్ ఇబ్రహీం, సెక్స్ రాకెట్, కాల్‌మనీ కేటుగాళ్లకు కూడా పోటీ చేసే హక్కు ఉందన్నారు. గాంధీ లాంటి మంచి వారికి సీటు ఇవ్వొచ్చని, దావూద్ ఇబ్రహీం లాంటి వారికి, లాండ్ మాఫియాగాళ్లకు, ఉమనైజర్లూ ఇవ్వొచ్చన్నారు. ఎన్‌టి రామారావు గొప్ప ఆశయంతో పార్టీని స్థాపించారని, ఆ ఆశయంతోనే పనిచేయాలని ఉంటే చేయొచ్చని అన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని పక్కదారి పట్టించాలంటే ఇలాంటి వారికి సీట్లు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. తాను ఢిల్లీస్థాయి నాయకుడనని, తన సేవలు పార్టీ కావాలంటే వాడుకోవచ్చని అన్నారు. తాను ఎంపి అయితేనే ఈ స్థాయి రాలేదని, తనకు ఒక బ్రాండ్ ఉందని వ్యాఖ్యానించారు. ఎంపి కాకపోతే టాటా ట్రస్ట్ లాంటివి తెచ్చి సేవ చేస్తానేమో అన్నారు. కేశినేని చిన్నికి టిడిపి టికెట్ ఇస్తే మద్దతు ఇచ్చేదిలేదన్నారు. క్యారెక్టర్ ఉన్న పేదవాడికైనా సీటు ఇస్తే ఎంపిగానేకాదు ఏదైనా చేస్తానన్నారు. కానీ చీటర్లు, లాండ్ మాఫియా డాన్లు, రియల్ ఎస్టేట్ మోసగాళ్లు, పేకాట క్లబ్‌లు నడిపే వారికి మద్దతు ఇవ్వబోనన్నారు. నాని చేసిన రాజకీయ వ్యాఖ్యలు టిడిపి నేతలను కలవరపెడుతోంది.

సందడిగా సంక్రాంతి

భవానీద్వీపంలో వేడుకల్లో పాల్గొన్న మంత్రి రోజా

ప్రజాశక్తి-భవానీపురం: భవానీ ఐలాండ్‌లో గత ఆరు రోజులుగా టూరిజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి వేడుకల నేపథ్యంలో సోమవారం కనుమ పండుగ రోజున రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక క్రీడలు, యువజనాభివద్ధి శాఖా మంత్రి మంత్రి ఆర్‌కె రోజా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టూరిజం లక్ష్యం పర్యాటక కార్యకలాపాలను మెరుగుపరచడం, రాష్ట్రంలో పర్యాటకాన్ని మరింతగా పెంచాలని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర అభివద్ధికి బాధ్యతాయుతమైనది పర్యాటక రంగం అన్నారు. విజయవాడ పరిసరాల్లో, భవానీ ద్వీపం అత్యంత అద్భుతమైన పర్యాటక ప్రదేశమని తెలిపారు. భవానీ ద్వీపంలో సంక్రాంతి సందడిని నిర్వహించడం అనేది ఆచారాలు, సంప్రదాయాల ప్రాముఖ్యత గురించి ప్రత్యేకించి నేటి తరాల్లో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఒక అద్భుతమైన కార్యక్రమమని తెలిపారు. సాంప్రదాయ గ్రామాన్ని అనుభవించడానికి గ్రామ వాతావరణం సష్టించబడి, ఇక్కడ. సంక్రాంతి అనేది గ్రామీణ గ్రామంలో జరుపుకునే పండుగ అన్నారు. సందర్శకులను ఆకర్షించడానికి, ఈవెంట్‌లో పాల్గొనేలా వారిని ప్రోత్సహించడానికి అనేక కార్యకలాపాలు రూపొందించబడ్డాయని చెప్పారు. కోలాటం, శాస్త్రీయ నత్యాలు, బుర్ర కథలు, గానం, హరిదాసులు, గంగరెద్దులు, కుండల తయారీ, జానపద నత్యం, జానపద గానం, గాలిపటం ఎగురవేయడం, బోనాఫైర్, హైదరాబాద్‌తో సహా ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల నుండి, తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి ప్రజలు దీనిని ఇష్టపడుతున్నారని చెప్పారు. పిల్లలు, విద్యార్థులు గానం, నత్యం, వ్యాస రచన, డ్రాయింగ్, సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని తమ ప్రతిభను కనబర్చారన్నారు. గత ఐదు రోజులుగా పది వేల మంది ప్రజలు సంక్రాంతిలో పాల్గొనేందుకు ద్వీపాన్ని సందర్శించినట్లు ఆమె తెలిపారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక 48వ డివిజన్‌లో చిచ్చా బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు, సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 48వ డివిజన్‌లో చిచ్చా బ్రదర్స్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొంది ప్రథమ బహుమతి సాధించిన ఐదుగురికి, రెండో బహుమతి సాధించిన 15 మందికి, మూడో బహుమతి సాధించిన వారికి 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి చేతుల మీదుగా సోమవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిళ్లా జగ్గు, అయితా కిషోర్, కోళ్ల రజిని, అత్తలూరు పెద్దబాబు, లక్ష్మి, వరలక్ష్మి, దుర్గారావు, బాయన అమర్నాథ్, నాగు, ఆర్. శ్రీను, జాని, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని పాతపేట గడ్డ వద్ద ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృహం వద్ద సంక్రాంతి సంబరాలను విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భావితరాలకు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పే విధంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ అన్ని వర్గాల ప్రజలలో నూతన ఉత్సాహాన్ని నింపడం సంతోషమన్నారు. తెలిపారు. చిన్నారుల సాంప్రదాయ నత్యాలు, చిన్నారులకు భోగి పండ్లు, భోగిమంటలు, రంగవల్లుల కార్యక్రమం, గంగారెద్దుల విన్యాసం, హరిదాసుల సంకీర్తనలు, జడ కోలాటాల బందనాట్యాలు, సాంప్రదాయ నృత్యం, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. **ప్రజాశక్తి-నందిగామ:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా దేవినేని వెంకట రమణ యూత్ మరియు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తోటరావులపాడు గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) పాల్గొన్నారు. ముందుగా నందిగామ పట్టణ బైపాస్ చందాపురం రోడ్డులో నానికి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చందాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు వినోద్ ఇంటికెళ్లి వారి కుమార్తెను ఆశీర్వదించారు.

వన్‌టౌన్‌లో...

జగ్గయ్యపేటలో...

సాయి, శ్రీనివాసరావు ఆశయ సాధనకు కృషి



ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు శ్రీరామనేని సాయి, శ్రీరామనేని శ్రీనివాసరావు 23వ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. సాయి, శ్రీనివాసరావు చిత్రపటాలకు సిపిఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, ఎవి నారాయణ, ఎం శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయి, శ్రీనివాసరావు కృష్ణా పుష్కరాల సమయంలో కృష్ణానదిలో పడి దుర్మరణం చెంది నేటి 23 సంవత్సరాలు అయిందని, సాయి, శ్రీనివాసరావు ఆశయాలను సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి తండ్రి శ్రీరామనేని లక్ష్మీ నారాయణ, పత్తిపాటి శ్రీనివాసరావు, శ్రీరామనేని వెంకటేశ్వరరావు, బాల వెంకటేశ్వరరావు, అబ్బూరి శ్రీనివాసరావు, చాపలమడుగు వెంకయ్య, చంద్ర సుబ్బారావు, శ్రీరామనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల గొడవలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-తిరువూరు: మూడు రోజులు జరిగిన కోడి పందేల శిబిరంలో చివరోజు సోమవారం జరిగిన గొడవలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరువూరులోని ఒక మామిడి తోటలో పెద్ద ఎత్తున నిర్వహించిన కోడి పందేలకు ఈప్రాంతంతో పాటు తెలంగాణ ప్రాంతాల నుండి కూడా పందెంరాయుళ్లు తరలివచ్చారు. ఒక పందెం విషయం లో తెలంగాణా నుండి వచ్చిన ఎర్రగుంట, సత్తుపల్లి ఏరియా వాళ్ల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుని కొట్లాటకు దారితీసింది. ఈ క్రమంలో సత్తుపల్లి ఏరియాకు చెందిన వాళ్లు ఎర్రగుంట వాళ్లపై కర్రలతో దాడి చేయటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. దీనితో జూద నిర్వాహకులు వారిని వెంటనే తిరువూరులోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

రిలయన్స్ జ్యూయలరీలో డ్రీమ్ సేల్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రిలయన్స్ జ్యువెలరీలో డ్రీమ్ డైమండ్ సేల్‌ను ప్రారంభించినట్లు రిలయన్స్ జ్యువెలరీ సీఈవో సునీల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సేల్‌లో భాగంగా వివిధ రకాలైన డిజైన్లతో కూడిన వజ్రాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నెక్లెస్ సెట్లు, పెండెంట్ సెట్లు, గాజులు, బ్రేసెట్లు, ఉంగరాలు, ఎన్నెన్నో డిజైన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అన్ని రకాలైన ఆభరణాలపై 25 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. ఈఆఫర్ ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పండుగల సందర్భంగా అందించిన ఆఫర్లకు మంచి స్పందన రావడంతో సేల్‌లో భాగంగా మరిన్ని సరికొత్త డిజైన్లను జోడించి వచ్చేనెల వరకు ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు.

మాయావతి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ: మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన సందర్భంగా నందిగామలో గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్‌లోని పార్స్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన ఆమె ఒక ఘనతను, దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు, నియోజకవర్గ పార్స్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ కౌన్సిల్ అధ్యక్షులు యారగొర్ల రామారావు, రిటైర్డ్ ఎంఈఓ కే జెడ్ ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'టిడిపితోనే ప్రజా సంక్షేమం'

ప్రజాశక్తి-నందిగామ: ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యమవుతుందని పట్టణ టిడిపి నాయకులు సయ్యద్ రసూల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎంతో అవేదనతో, బాధతో పెద్ద ఎత్తున ఇదేం ఖర్మ కార్యక్రమానికి తరలి వస్తున్నారని పేర్కొన్నారు. తమ బిడ్డల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు చాలా ఆవేదన చెందుతున్నారన్నారు. జగన్ పాలనతో ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: రామవరప్పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవార్ల సంక్రాంతి జాతర మహోత్సవాలలో భాగంగా గ్రామోత్సవం అంగరంగ వైభోత్సవంగా గ్రామంలో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామోత్సవానికి బయలుదేరారు. తమ ఇంటి ముందుకు వస్తున్న పేరంటాలు అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో స్వాగతం పలికి మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. గ్రామోత్సవంలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బోయిన భాను ప్రదీప్, ఆలయ ఇఒ లోకేశ్వరి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంకు

నూతన పాలకవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ స్థానిక సత్యనారాయణపురంలోని శ్రీ శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి వైవి కోటేశ్వరరావు వివరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ ఉత్తర్వులు మేరకు సోమవారం స్థానిక ప్రశాంతి మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ నందు ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కుసుమ లావణ్యదేవి చైర్మన్‌గా, ఆర్.అమూల్య కల్పన వైస్ చైర్మన్‌గా, బ్యాంక్ డైరెక్టర్లుగా జి.అపర్ణ, వి.నాగమణి, కె.లక్ష్మి కుమారి, ఎం.జ్ఞానాంబ, పి.రాధిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వివరించారు. శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంక్ సిఇఒ జి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నిక కాబడ్డ ఐదుగురు డైరెక్టర్లు, చైర్మన్ ,వైస్ చైర్మన్ ఐదు సంవత్సరాల కాలం బ్యాంకు అధికారులుగా కొనసాగుతారని తెలిపారు. అదే విధంగా ఇప్పటివరకు రూ.28.50 కోట్లు డిపాజిట్లు ఉండగా 18 కోట్ల 60 లక్షలు అడ్వాన్స్ ఉన్నాయని, మొత్తం 4,600 మంది సభ్యులతో ఈ బ్యాంకు కొనసాగుతుందని, ఈ ఐదు సంవత్సరాల కాలం ఈ మొత్తం యొక్క బాధ్యత వీరు నిర్వహిస్తారని వివరించారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలను ఎన్నికల అధికారి వై.వి.కోటేశ్వరరావు, చక్రవర్తి, బ్యాంక్ సిఇఒ జి.ప్రభాకర్ రావు అందజేశారు.

ప్రభుత్వ సంస్థలను కాపాడుకుందాం

ఎఐఐఇఎ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి కళాధర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ఇటీవల జరిగిన ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) 26వ జాతీయ మహాసభల్లో తీర్మానించారని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కలకత్తాలో జరిగిన జాతీయ మహాసభలకు 500 మంది మహిళా ప్రతినిధులతో దేశం నలు మూలల నుండి దాదాపు 2వేల మంది ప్రతినిధులను, పరిశీలకులు హాజరయ్యారని అన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంస్థలపై పెరుగుతున్న దాడి, ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణ, ధరల పెరుగుదల, నేషనల్ మానిటైజేషన్‌పైప్‌లైన్ పాలసీ తదితర అంశాల గురించి చర్చించారన్నారు. ప్రభుత్వ రంగ భీమా పరిశ్రమ, ప్రభుత్వ రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఆర్థిఖ వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభం, సమాజంలోని లౌకిక, ప్రజాస్వామ్య హక్కులపై పెరుగుతున్న దాడులపై కూడా దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సాదారణ బీమా కంపెనీలను ఏకీకృతం చేయాలని కోరారన్నారు. ఎల్ఐసి, సాదారణ భీమా కంపెనీలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నందున, క్లాస్3, క్లాస్ 4 ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, ఫ్యామిలీ పెన్షన్ 30 శాతానికి పెంచాలని కోరుతూ రానున్న బడ్జెట్ సమావేశాల కాలంలో రెండు గంటల సమ్మె నిర్వహించాలని మహాసభ పిలుపునిచ్చిందన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎఐఐఇఎ అధ్యక్షుడిగా వి.రమేష్, ప్రదాన కార్యదర్శిగా శ్రీకాంత్ మిశ్రా, కోశాధికారిగా బి.ఎస్. రవి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రదాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్, అసోసియేషన్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారని తెలిపారు.

కోడిపందేల్లో టిడిపి కార్యకర్త అనిల్ హత్య

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ పంచాయతీ శివారు శీతాయలంక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మేడికొండ అనిల్ (వందలు) (35) ఆదివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం రాత్రి అవనిగడ్డ లంకల్లో పేకాట శిబిరం వద్దకు వెళ్లి అక్కడ పేకాట ఆడి అనంతరం స్నేహితులతో కలిసి శిబిరం సమీపంలో మద్యం సేవించాడు. నాగరాజు(కత్తులోడు), మరికొందరు కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో అనిల్ పై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. తీవ్ర గాయాలకు గురైన అనిల్‌ను అవనిగడ్డ ఏరియా వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్య చికిత్స కోసం మచిలీపట్నం, ఆ తర్వాత విజయవాడకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. అనిల్, నాగరాజుకు గతంలో చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. అయినప్పటికీ వారిరువురూ స్నేహం గానే ఉంటున్నారని తెలిసింది.సమయం కోసం వేచి చూసిన నాగరాజు మామిడి తోటలో తన వ్యూహాన్ని అమలు చేసినట్లు చెప్పుకుంటున్నారు. అనిల్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అవనిగడ్డ ఒకటో సెగ్మెంట్ నుంచి టిడిపి తరఫున ఎంపీటీసీగా అనిల్ పోటీచేశాడు. అనిల్ మరణంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి మహబూబ్‌బాష, చల్లపల్లి సిఐ బి బి రవికుమార్, అవనిగడ్డ సిఐ జి.శ్రీనివాస్ ఎస్ఐ కె.శ్రీనివాస్ పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు నిందితుడి అరెస్టు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్లు డి.ఎస్.పి చెప్పారు. అనిల్ హత్యను జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సంవత్సరాల అంబేద్కర్ తీవ్రంగా ఖండించారు. దళిత యువకుడిని హత్య చేయటం దారుణమని హత్యకు పాల్పడ్డ పాల్పడ్డ నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ముస్తాబాదలో గొడవ జరుగుతున్న దృశ్యం

ముస్తాబాదలో కొట్లాట

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో సోమవారం కోడిపందాల శిబిరం వద్ద రెండు గ్రూపుల వారు బాహాబాహీకి తలపడ్డారు. పందేల వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య ఏర్పడిన వివాదం పెద్దదయ్యింది. ఇరుగ్రూపుల వారు ప్లాస్టిక్ కుర్చీలతో కొట్లాడుకున్నారు. కొంతమందికి తలలు పగిలాయి. కోళ్ల నెత్తురుతో తడిసిన నేల చివరి రోజున మనుషుల రక్తంతో తడిసిందని గ్రామస్తులు తెలిపారు.

జోరుగా కోడిపందేలు

మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడిలో ఏర్పాటు చేసిన బరిలో కోడిపందాలతో పాటు పేకాట, చిన్నబజార్ ,పెద్ద బజార్, కాయ్ రాజా కాయ్, గుండాట ,సెవెన్ లక్కీ తదితర జూదాలు మూడు రోజుల పాటు యథేచ్ఛగా కొనసాగాయి. మొత్తం మీద కోట్లలో టర్నోవర్ జరిగినట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. సంక్రాంతి పండుగ ముందు నియంత్రణ కోసం ఏర్పడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పనితీరు కనబర్చలేకపోవడం విమర్శలకు తావిచ్చింది.

పమిడిముక్కల : మండలంలోని ముళ్ళపూడి, కపిలేశ్వరపురం, వీరంకిలాకు, మంటాడలో కోడి పందాలు పెద్దఎత్తున జరిగాయి. పేకాట, బొమ్మాబొరుసు, గుండాట వంటి జూదక్రీడలు కూడా పెద్దఎత్తున జరిగాయి.

ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జోగి రమేష్

వాస్తవాలకు ప్రతిరూపం ప్రజాశక్తి

కేలండర్ ఆవిష్కరణలో మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-బంటుమిల్లి

నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ వాస్తవాలను ప్రజలకు అందిస్తున్న పత్రిక ప్రజాశక్తి అని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజాశక్తి కేలండర్‌ను సోమవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రజాశక్తి మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్న బాబు, బంటుమిల్లి మండల సచివాలయ కన్వీనర్ కుప్పర్తి సుబ్బారావు, నాగేశ్వరావుపేట పంచాయతీ ఇన్‌ఛార్జి యనుముల కొండ, లక్ష్మీనారాయణ పురం కన్వీనర్ పోలగాని వెంకటేశ్వరావు, జానకిరామపురం కన్వీనర్ లక్కాప్రగడ మారుతి, వార్డు సభ్యులు బొమ్మా, కొర్లపాడు మాజీ సర్పంచ్ బొడావుల గాంధీ, సాతులూరు మాజీ సర్పంచ్ చోడవరపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో

పలుచోట్ల సందడిగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - గుడివాడ

గుడివాడ స్లేటర్ పేటలో ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సోమవారం కార్యదర్శి రజిని అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలకు రన్నింగ్ రేసు , లెమన్ స్పూను, డాన్సులు, మ్యూజికల్ చైర్ అటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సొలేషన్ బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి వెంకటేశ్వరమ్మ, భూలక్ష్మి, రమణ, జమలమ్మ, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారులో వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక రైతు బజార్‌లో సంక్రాతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రైతు బజారు ఎస్టేట్ అధికారి లంకే చక్రవర్తి ఆధ్వర్యంలో రంగవల్లులు నిర్వహించారు. రైతు బజారులో స్టాళ్లు నిర్వహిస్తున్న మహిళలు, యువతులు రైతు బజారు ప్రాంగణంలో అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రతి ఎటా ఇలా సందడి వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష వ్యక్తంచేశారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం

స్థానిక అమ్మ చిల్డ్రన్ హోమ్‌లో కనుమ పండుగ సందర్భంగా అనాథ వృద్ధులు, బాలలకు అన్నదాన సేవా కార్యక్రమం సోమవారం ప్రముఖ న్యాయవాది కలపాల వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆశ్రమ ఛైర్మన్ కానూరి శేషుమాధవి మాట్లాడుతూ కనుమ పండుగ శుభ సందర్భంగా ఆశ్రమంలోని అందరికీ అన్నదానం చేసిన దాత వెంకట రమణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియాల హనుమంతు , శివ, సుధీర్, నల్లమోతు రమేష్ , నిడమర్తి బుజ్జారావు , షుకూర్ , ఆశ్రమ సిబ్బంది శ్రావణి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు శోభనాచలపతిరావు

ప్రజాశక్తి - గుడివాడ

సిపిఎంలో కేతన శోభన చలపతిరావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ అన్నారు. గుడివాడ సిపిఎం కార్యాలయంలో శోభనాచలపతిరావు సంతాపసభ సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడుతూ చలపతిరావు 1964లో పార్టీలో సభ్యులుగా చేరారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. పార్టీలో నీతి నిజాయితీలతో ఉన్న వ్యక్తి మన చలపతిరావు అని కొనియాడారు. చేనేత కార్మికులు 105 మంది చనిపోయిన తర్వాత వారి పేర్లు సర్వే చేసి ఎక్స్‌గ్రేషియా కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. రాష్ట్ర మహాసభ ప్రచార జాత గుడివాడ చేరుకున్న తర్వాతా మరణించడం బాధాకరమన్నారు. 1964వ సంవత్సరం నుంచి చివరికి తుది శ్వాస విడిచే వరకూ పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా కేతన శోభనా చలపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, పార్టీ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, పంచల నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న బాలకృష్ణ

ఐద్వా, కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఐద్వా,కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాజుపేట మగ్గాల కాలనీలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 25 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట శాఖ కార్యదర్శి సిహెచ్ రాజేష్ ,కెవిపిఎస్, మహిళా సంఘం నాయకులు సిహెచ్ విజయలక్ష్మి, కే సుజాత, ఎం పద్మ డివైఎఫ్ నాయకులు ఐ శ్రీనివాస్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ ,సి ఐ టి యు,జిల్లా నాయకులు,ఎం పోల్ నాయుడు, కె.వి రమణ ,సిహెచ్ జయ రావు లు పోటీలను పర్యవేక్షించారు.పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

అందంగా తీర్చిదిన ముగ్గులు

ముగిసిన జాతీయస్థాయి ఆర్చరీ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని వి.ఆర్. సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలు సోమవారంతో ముగిశాయి. సోమవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు టోర్నమెంట్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.యల్. జిందల్, కార్యదర్శి చెరుకూరి కృష్ణకుయారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ,చెరుకూరిసత్యనారాయణ, చీఫ్ స్కోరర్ ఆర్.యన్.సింగ్ తదితరులు బహుమతులను, మెడల్స్‌ను అందచేశారు. ఈసందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ యన్‌టిపిసి ఓల్గా మెమోరియల్ 13వ మినీ అండర్ -14, 5వ కిడ్స్ అండర్ -9 జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలు నగరంలో విజయంతంగా జరిగాయని తెలిపారు. ఈపోటీలకుగాను దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. వారికి వసతి, భోజన సౌకర్యాలు కల్పించామని ఈసందర్భంగా టోర్నమెంట్ విజయవంతగా నిర్వహించేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కుటుంబ సభ్యుల కేలండర్ బహూకరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా వినియోగదారులకు సేవలను అందించాలనే ఉద్దేశంతో కుటుంబ

సభ్యుల ఫోటోలతో కూడిన క్యాలెండర్‌ను ఉచితంగా అందించినట్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీలర్ పైలెట్ సర్వీస్ స్టేషన్ అధిపతి ఎం.వి.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 600 మంది వినియోగదారులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఫోటోలు దిగి వెంటనే వారి ఫోటోలతో ఉన్న క్యాలెండర్‌ను తమ వెంట తీసుకువెళ్లారన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఫోటోలను దిగారన్నారు. ఈకార్యమరకమంలో ఐవోసిఎల్ చీఫ్ డివిజనల్ రిటైల్ హెడ్ నరేంద్ర మౌర్య, అనిల్, ఎన్‌టిఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కె.వరప్రసాద్, సంస్థ మేనేజర్ కె.వెంకటప్పయ్య, నంద కిషోర్ పాల్గొన్నారు.

తిరుగు ప్రయాణానికి 400 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-విజయవాడ: సంక్రాంతి తరువాత తిరుగు ప్రయాణం కోసం విజయవాడ నుంచి 400 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.యేసుదానం తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఎపిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న ఈ ప్రత్యేక బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు ప్రత్యేక సర్వీసులను నడపడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 227 సర్వీసులు, రాజమండ్రి 15, విశాఖపట్నం 41, బెంగూరు ఆరు, చెన్నై 41, ఇతర ప్రాంతాలకు 90, మొత్తం 400 సర్వీసులను నడుపుతున్నామన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో సాధారణ చార్జీలు మాత్రమేనని, ఎటువంటి అదనపు చార్జీలు వసూలు చేయబడవన్నారు. కుటుంబంలో ఐదు టికెట్లు ఒకేసారి బుక్ చేసుకుంటే ఐదు శాతం రాయితీ, తిరుగు ప్రయాణం ఒకేసారిపై పది శాతం రాయితీ, సీనియర్ సిటిజన్స్‌కు 25 శాతం రాయితీ ఇవ్వబడుతుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 591 ప్రత్యేక బస్సులను నడపడం జరిగిందన్నారు. దీని వల్ల ఒక కోటి ఇరవై రెండు లక్షలు అదనపు ఆదాయం వచ్చిందని ఆర్‌ఎం తెలిపారు. 62 శాతం ఆక్యుపెన్సీ సాధించడం జరిగిందన్నారు.

ప్రజాసంఘాల ఆటా...పాట

ప్రజాశక్తి-విజయవాడ

సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఆట-పాట-సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో సింగ్‌నగర్‌లోని పలు డివిజన్లలో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, కబడ్డీ, క్రికెట్, బకెట్‌లో బాల్ వేయడం తదితర ఆటలను నిర్వహించారు. సింగ్‌నగర్ 58వ డివిజన్ కృష్ణా హోటల్ సెంటర్, కనగదుర్గానగర్, షాదీఖానా ఏరియా, భగత్‌సింగ్‌నగర్, శివాలయం ఏరియా తదితర ఏరియాల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆటలు-పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ ఆటల్లో 462 మంది మహిళలు, చిన్నారులు, పెద్దలు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు, నాయకులు భూపతి రమణారావు, కె దుర్గారావు బహుమతులు అందజేశారు. కృష్ణా హోటల్ సెంటర్‌లో భరత నాట్యం, కూచిపూడి నాట్యం, వెస్ట్రన్ ప్రోగ్రామ్, సినీపాటలకనుగుణంగా బాలబాలికలు ప్రదర్శించిన డ్యాన్స్, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తొమ్మిది టీమ్‌లు 118 మంది కళాకారులు, చిన్నారులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. 63వ డివిజన్ రాజీవ్‌నగర్, 32వ డివిజన్ అయోధ్యనగర్, 57వ డివిజన్ ఆర్‌ఆర్ పేట, దుర్గాపురం తదితర ప్రాంతాల్లో కబడ్డీ, క్రికెట్, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, బకెట్‌లో బాల్ వేయడం వంటి ఆటలను నిర్వహించారు. 58వ డివిజన్ కృష్ణా హోటల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ సింగ్‌నగర్ ఏరియాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 1980 నుంచి క్రీడలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు రానురాను ప్రజలకు దూరమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తూ... కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సాంప్రదాయ ఆటలకు ప్రభుత్వాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వీటికి నాయకత్వం వహిస్తుండటం దారుణమన్నారు. క్రీడాకారులకు అందుబాటులో ఉండాల్సిన స్టేడియాలను, ఇతర ఆట స్థలాలను నేటి ప్రభుత్వాలు ప్రయివేటు వ్యక్తులకు కారు చౌకగా దారాదత్తం చేస్తున్నాయని విమర్శించారు. నూతన స్టేడియాలను నిర్మించే పరిస్థితి లేదన్నారు. క్రీడా రంగంపై ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదన్నారు. సాంస్కృతిక కళారూపాలు బాలబాలికలు నేర్చుకునేందుకు కళా వేదికలు కరువవుతున్నాయన్నారు. క్రీడలు, సాంస్కృతిక రంగాల పట్ల ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, లాయర్ ఎ సుధాకర్, పౌరసంక్షేమ సంఘం నాయకులు బి రమణారావు, నాయకులు ఎస్ విజయలక్ష్మీ, ఎస్‌కె దేవి కుమారి, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్‌కె నిజాముద్దీన్, ఎస్‌కె రసూల్, ఎ సాయి, కె దుర్గ, టి శ్రీను, ఎంవి రమణ, యు రామరాజు, టి ప్రభుదాస్, ఎం బాబూరావు, ఝాన్సీ, మల్లంపల్లి శివ, ఆర్ కోటేశ్వరరావు, ఆషా, బాలాజి, టి ప్రవీణ్, ఎం శివలింగేశ్వరరావు, బి సాంబిరెడ్డి, పి పిచ్చమ్మ, బి రాంబాబు, అమ్ములు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణంలోనే 11వ వార్డులో సిపిఎం ఆఫీస్ బజారులో ఐద్వా, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.గోపాల్, సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు సయ్యద్ లాల్ సలాం, మహిళా సంఘం నాయకురాలు బాజీద్ బీ, కొప్పాకుల వరలక్ష్మి, షేక్ బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-భవానీపురం:** పశ్చిమ నియోజకవర్గంలోని 40, 41, 42 డివిజన్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు ఘనంగా జరిగాయి. భవానీపురం బ్యాంక్ సెంటర్‌లో సిఐటియు నాయకులు ఎస్.సుబ్బారెడ్డి నేతృత్వంలో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు లెమన్ అండ్ స్పూన్, సైకిల్, రన్నింగ్ వంటి వివిధ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది బాలబాలికలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. సిఐటియు నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నేడు పాఠశాలల్లో ఆట పాటలు కరువయ్యాయని, చదువుతో పాటు క్రీడల్లో కూడా పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బి.ఎ.రావు, ఎం.మురళీ, అచ్చేశ్వరరావు, ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి, విక్రం లక్ష్మీ, పిఎన్ఎం నాయకులు పి.అప్పన్న, కె.రమణమ్మ పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 39 సంవత్సరాలుగా గ్రామస్థాయి ఆటలు పోటీలు నిర్వహించడం అభినందనీయమని జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ బాలాజీనాయక్, చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్.చినబాబు అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గత పది రోజులుగా 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్, చెస్, క్యారమ్స్, వ్యాసరచన, కబడ్డీ, ముగ్గులు, రన్నింగ్, సైకిల్ స్లో, మ్యూజికల్ చైర్స్, చిన్నపిల్లలకు రన్నింగ్ వంటి ఆటల పోటీలు గ్రామస్థాయిలో నిర్వహించారు. ఆదివారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు ఆదివారం రాత్రి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో సాంప్రదాయ క్రీడలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఇదే విధానం ప్రతి ఒక్క సంవత్సరం కూడా కొనసాగాలన్నారు. ఐద్వా నాయకులు సోమోజు నాగమణి మాట్లాడుతూ యువత జూదం, పేకాట వైపు వెళ్లకుండా ఉండాలని, గ్రామం అంతా ఐక్యంగా ఉంచాలని అన్నారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో 1994లో సారా ఉద్యమం, 2011లో కాపుసారా ఉద్యమం చేసి రాష్ట్రానికి షేర్‌మహ్మద్‌పేట ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల రాజేశ్వరి, దంతాల వెంకటేశ్వర్లు, జుజ్జువరపు వెంకటరావు, కె శ్రీనివాసరావు, షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాథం, బాలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించటం అభినందనీయమని వత్సవాయి ఎస్సై అభిమన్యు అన్నారు. వత్సవాలు జిల్లా పరిషత్ హైస్కూల్లో ముగ్గులు పోటీలను ఆయన ప్రారంభించారు. యువతీ యువకులు పక్కదారి పట్టకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన ప్రజాసంఘాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, గంగుల

ఆయోధ్యనగర్‌లో బహుమతులు అందజేస్తున్న బాబూరావు

భవానీపురంలో పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

జగ్గయ్యపేటలో...

వెంకయ్య మహిళా సంఘం నాయకురాలు పద్మ, సీనియర్ అసిస్టెంట్ అనిత, బి,.దివ్య, జి.పద్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీలో సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వ హించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, భరతకుమారి, ప్రమీల, పి.శ్రీనివాసరావు, ఎం.చింతయ్య, డి.శివరామకృష్ణ, కె.వి.రత్నం, సిహెచ్.సత్యనారాయణ, ఎస్ కె.ఖదీర్, ఆకుల రవి, పి.తులసీరాణి, ఎం.నాగమణి, ఎస్.కె.జాన్ బి తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ:** ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో యనమలకుదురు గ్రామంలో తాడిగడప డొంకరోడ్డు విఎల్ భవన్, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆటలు పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవ సభలో ఎస్‌పి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలకు పెనమలూరు ఎస్ఐ అర్జునరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు షేక్ ఖాసిం, క్రాంతి, ఎస్‌కె ఇబ్రహీం, గోపి, ఎస్‌కె వలిమా, కోసూరి నరేష్, నాని, జానీ, ఆశ, జాన్వి, ఎస్‌పి డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ రాజేష్ పాల్గొన్నారు.

యనమలకుదురులో...

తిరువూరులో...

వత్సవాయిలో...

ప్రజాసంఘాల సంక్రాంతి ఆటల పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న యువతీ యువకులు, పిల్లలు, మహిళలు

ప్రజాశక్తి-యంత్రాంగం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో సిపిఎం, దాని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిల్లలు, మహిళలు, యువతీ యువకులకు వివిధ అంశాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు సైతం అందజేశారు.

ఐద్వా, రైతుసంఘం ఆధ్వర్యంలో పోటీలు

బంటుమిల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా బంటుమిల్లి మండలంలోని ములపర్రు, బంటుమిల్లి రజకుల వీధిలో ఐద్వా, రైతు సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు

బంటుమిల్లిలో

గన్నవరంలో

ఉంగుటూరులో

గండిగుంటలో

జరిపారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి చిగురుశెట్టి రమాదేవి, గౌరిశెట్టి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మాధురి, రమేష్, నిష్కా, శాన్విముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతులు ఇచ్చార. రెండో బహుమతి కె.భవ్యశ్రీ, గౌరిశెట్టి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గౌరిశెట్టి వెంకన్న బాబు దంపతులు,మూడో బహుమతి అందే అనురాధకు చిగురు శెట్టి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చిగురుశెట్టి వీరబాబు దంపతులు ప్రధానం చేశారు. ప్రత్యేక బహుమతులు పెన్నేరు అంజలికి గౌరిశెట్టి మేఘన ఇచ్చారు. రెండో బహుమతి బత్తుల సాంబశివరావు ఇచ్చారు. మ్యూజికల్ చైర్స్ ఆట పోటీ జరిగింది. మొదటి బహుమతి కె.సౌజన్య, చిగురుశెట్టి ఏసుబాబు జ్ఞాపకార్థం వారి సతీమణి మాధవి, అతని బావమరిది గౌరిశెట్టి సుబ్రహ్మణ్యం మొదటి, రెండు, మూడు బహుమతులు ఇచ్చారు. మ్యూజికల్ చైర్‌లో పాల్గొన్న అందరికీ వెంట్రపాటి పాపారావు భార్య నాగరత్నం జ్ఞాపకార్థం వారి కుమారులు బహుమతులు

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ఇచ్చారు. బ్యాడ్మింటెన్ పోటీలో విన్నర్స్‌గా గెలిచిన తిరుమలశెట్టి అఖిలేష్, బత్తుల రాజా, రన్నర్‌గా నిలిచిన గ్రంథం మణికంఠ, బత్తుల శ్రీనివాస్‌కు, గౌరిశెట్టి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గౌరిశెట్టి శాన్వి, నిష్కా, మేఘన బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా బంటుమిల్లి మండల నాయకురాలు మాజేటి పద్మ, సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండలం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, నాగిశెట్టి చంద్రశేఖరరావు, నాగిశెట్టి కృష్ణ,మారుబోయిన మధు, గౌరిశెట్టి సుబ్రహ్మణ్యం, గౌరిశెట్టి వాకాలయ, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేశారు.

మహిళలకు రంగవల్లులు

గుడ్లవల్లేరు : వాసవీ క్లబ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో కేలండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి క్షేత్రంలో రంగవల్లుల పోటీ ఆదివారం నిర్వహించినట్లు వాసవీ క్లబ్ అధ్యక్షులు కొల్లిపర అనసూయ తెలిపారు. 30 మంది పాల్గొని వివిధ రకాలుగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ జిల్లా ఇన్‌ఛార్జి శేగు బబిత పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ఎంపిక చేసి అందజేశారు. మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేబినెట్ జాయింట్ సెక్రెటరీ గాదె మోహన్‌బాబు, విజయం చైర్‌పర్సన్ చిట్టూరి శ్రీనివాస్, బచ్చు సుదర్శన్, క్లబ్ కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు పాల్గొన్నారు.

గుడివాడలో

సిపిఎం ఆధ్వర్యంలో ఆటల పోటీలు

గన్నవరం : సిపిఎం గన్నవరం కమిటీ ఆధ్వర్యంలో దళితవాడలో యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉట్టి కొట్టుడు పోటీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. సిపిఎం నాయకులు మిరప నాగేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, స్థానికులు తిరువీధి మరియదాసు పాల్గొన్నారు.

ఉయ్యూరులో

మండలంలోని అల్లాపురం గ్రామంలో మహిళలకు ముగ్గులు పోటీలు, డాన్స్ బేబీ డాన్స్ లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. మల్లంపల్లి జయమ్మ, అవుటుపల్లి సాంబయ్య పోటీలను పర్యవేక్షించారు. డాక్టర్ డి ఎస్ ప్రసాద్ జ్ఞాపకార్థం బహుమతులను వారి కుటుంబ సభ్యులు అందజేశారు.

నిమ్మాది ఏడుకొండలు జ్ఞాపకార్థం పోటీలు

ఉయ్యూరు : కెవిపిఎస్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు సాధనిక నాగళ్ళ రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో కెవిపిఎస్ నాయకుడు కీర్తిశేషులు నిమ్మాది ఏడుకొండలు జ్ఞాపకార్థం జరిగాయి. నగర పంచాయతీ పరిధిలోని ఐదో వార్డులో కబడ్డీ సబ్ జూనియర్స్, జూనియర్స్,సీనియర్స్ విభాగాల్లో పోటీలు జరిగాయి. బాలికలకు లెమన్ అండ్ స్పూన్, కుర్చీల ఆట, స్లో సైక్లింగ్, ఉట్టి కొట్టడం, ముగ్గుల పోటీలు జరిగాయి. నిమ్మాది ఏడుకొండలు ఇంటి వద్ద జరిగిన సభకు డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి అధ్యక్షత వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఉయ్యూరు బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కొలుసు విశ్వమోహన్, రిటైర్డ్ ఎంఇఒ పివి మల్లేశ్వరరావు, యుటిఎఫ్ పి.వి. రమణ మాట్లాడారు. పండుగ సందర్భంగా యువత చెడుత్రోవపట్టకుండా సన్మార్గంలో పయనింపజేయటానికి డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజా సంఘాలు ఇలాంటి పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎపి కౌలురైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరు శివనాగేంద్రం, ఐద్వా కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి వీరమాచినేని, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పవన్, కెవిపిఎస్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మాది గోపాల్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రేమ్ కుమార్, నివాస్, ఇస్మాయిల్, ఐద్వా మండల కార్యదర్శి నిమ్మాది నాగమణి, అఖిల, ఎల్లయ్య, కనకారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, నిమ్మాది శివరామకృష్ణ, ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు నిమ్మాది ప్రశాంతి, డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లాకుల, వివిధ ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

డివైఎఫ్ఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఆటల పోటీలు..

గన్నవరం : ఉంగుటూరు మండలం ఎలుకపాడు గ్రామంలో డివైఎఫ్ఐ, సిపిఎం ఆధ్వర్యంలో పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ ఆటలు పోటీలను జుజ్జవరపు అభి, పొద్దుటూరి తంబి, మున్నంగి జోషి, సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రన్నింగ్ చిన్నపిల్లల విభాగంలో పులి అవినాష్ మొదట బహుమతి, రెండో బహుమతి లింగాల చెర్రీ, కుక్కల సిద్దు, రేష్మన్ చందు మొదటి, ద్వితీయ స్థానాలు పొందారు. మహిళల విభాగంలో మున్నంగి లీలా జెర్సీ, పేటేటి అరణ్య ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. కుర్చీలు పోటీల్లో పాగోలు వికాస్ మొదటి స్థానం, పొద్దుటూరు వివేక్ రెండో స్థానంలో పొందారు. చిన్న పిల్లల విభాగంలో సిద్దు అవినాష్ మొదటి స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో మున్నంగి జెర్సీ, దేవరపల్లి లాస్య ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం రామ్ చరణ్ గెలుచుకున్నారు. ఇందులో అజ్మీర రామ్ చరణ్, కుక్కమల్ల రేష్మన్‌చందు, దాసరి చందు, ఎ.సంతోష్ కుమార్, కార్తీక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మున్నంగి మార్తమ్మ, విశ్వేశ్వరరావు, కొండలు, కృపాదానం తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

కంకిపాడులో

యువత సన్మార్గంలో పయనించాలి : హరిబాబు

ప్రజాశక్తి-కంకిపాడు

దేశ భవిష్యత్తును కాపాడాల్సిన యువత చెడుమార్గాల్లో పయనించకుండా సన్మార్గంలో పయనించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. సంక్రాంతి సందర్భంగా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పండుగల సందర్భంగా యువత పెడత్రోవ పట్టకుండా సన్మార్గంలో పయనింపజేసేందుకు ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన, మహిళా, రైతు, కౌలు సంఘాలు ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించటం ఎంతో ముదావహమన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను విడనాడాలని కోరారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు తక్షణమే నగదును జమచేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి వి.మరియదాసు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు వై.జోజి, సిఐటియు మండల కార్యదర్శి టి.నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.సుఖేష్, రైతు సంఘం నాయకులు సిహెచ్ శ్రీహరి, యలమంచిలి నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం గ్రామ కార్యదర్శి గడ్డం రాజా, వి.సునీత తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-మొవ్వ

సంక్రాంతి పండుగ సందర్భంగా మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలకు విశేష స్పందన లభించింది. ఐద్వా, డివైఎఫ్ఐ, ఎపి కౌలురైతు సంఘం చినముత్తేవి గ్రామ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయిక ఆటల పోటీలలో ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాచాటారు. మహిళలకు ముగ్గుల పోటీ,చిన్నారులకు కుర్చీలాట ,యువకులకు పరుగు పందెం, స్లోసైక్లింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో అధిక సంఖ్యలో ఔత్సాహికులు పాల్గొని సందడి చేశారు. ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో విజేతలను ఎంపిక చేసి ఆహూతుల చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాలలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసవపూర్ణ, కౌలు రైతు సంఘం జిల్లా సహయ కార్యదర్శి శీలం నారాయణరావు, సర్పంచ్ కొమ్ము సౌదామిని, ఎంపిటీసి జి.బాగ్యలక్ష్మి, సిఐటియు నాయకులు ఎండి కరీముల్లా,విశ్రాంత ఉపాధ్యాయిని జొన్నలగడ్డ అరుణకుమారి, న్యాయవాది పోతుల శ్రీనివాస్, ప్రజాసంఘాల నేతలు మద్దల బసవరావు, పి.సంసోను,నాగేంద్ర, చెన్నకేశవ, విద్యాలోకేశ్వరి,రమేష్, శివ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో

హేతువాద సాహిత్యం మరింత ప్రచారం జరగాలి

త్రిపురనేని సంస్మరణలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : మహిళల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్న మనువాద భావజాలం, మత గ్రంథాల్లో ఉండే అశ్లీలత, మూఢ విశ్వాసాల నుండి నేటి సమాజాన్ని చైతన్య పర్చడానికి హేతువాద, భౌతికవాద సిద్ధాంతాలు అధ్యయనం, ప్రచారం దోహదపడతాయని ప్రజా సాహితి సంస్థ అధ్యక్షులు దివికుమార్ అన్నారు. సమాజాన్ని చైతన్య పర్చడానికి త్రిపురనేని, పెరియార్, గోరా, తాపీ ధర్మారావు, సివి, శ్రీశ్రీ వంటి సంస్కర్తలు చేసిన కషి మరువలేనిదన్నారు. ప్రముఖ హేతువాది,తెనాలి మునిసిపల్ పూర్వ చైర్మన్, న్యాయవాది, కవిరాజు త్రిపురనేని రామస్వామి 136వ జయంతి, 80వ వర్ధంతిని పురస్కరించుకుని అరసం, త్రిపురనేని స్మారక సంస్థ అభ్యుదయ సంఘాల ఆధ్వర్యాన నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ కర్యక్రమంలో తొలుత ప్రముఖ హేతువాది పెన్మెచ్చ సుబ్బరాజు సంకలనం చేసి వెలువరించిన 'మానవవాద మార్గం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. నాస్తికుడు మోతుకూరి అరుణకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివి కుమార్ మాట్లాడుతూ త్రిపురనేని వారి నివాసంలో నిత్యం సాహిత్య చర్చలు జరిగేవని, కురుక్షేత్ర సంగ్రామం, శంబుక వధ, సూత పురాణం, వివాహ విధి వంటి సాహిత్యం ద్వారా పురాణ కథల్లో ఉన్న ఆహేతుక, అస్పృశ్యత వంటి అంశాలపై హేతువాద దష్టిలో ప్రశ్నించారని వివరించారు. తెనాలి మునిసిపల్ చైర్మన్‌గా ఉన్న రోజుల్లో జంతుబలులపై నిషేధం విధించారని, ఆయనపై ఎంత మంది విమర్శలు చేసినప్పటికీ వెనుకడుగు వేయలేదని అన్నారు. త్రిపురనేని సాహిత్యం ఆ తర్వాత రోజుల్లో సంస్కరణ ఉద్యమాలు, కమ్యూనిస్టు ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని గుర్తు చేశారు. శ్రీశ్రీ సాహిత్య నిధి అధ్యక్షులు సింగంపల్లి అశోక్ కుమార్, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణ రావు మాట్లాడుతూ అటు నిజమైన ఆస్తికున్ని, నిజమైన నాస్తికున్ని అని చెప్పుకునే వారిలో సరైన సైద్ధాంతిక నిబద్ధత, నైతికత, పరిశీలనాత్మక ధోరణి లోపించాయని, వారి వారి భావజాలం ఎదుటి వారిని ఆలోచింపజేయాలి తప్ప అవమానకరంగా, హేళనగా వ్యవహరించకూడదన్నారు. ప్రశ్నించే వారిపై దాడులు సరికాదన్నారు. తాను చెప్పిందే వేదం అనుకుంటే ఎవరూ ముందుకు సాగలేరన్నారు. ప్రతి కమ్యూనిస్టు హేతువాది అయి ఉండాలని వివరించారు. జెవివి అధ్యక్షులు జంపా కృష్ణ కిషోర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ కాషాయీకరణ జరుగుతోందన్నారు. ఫాసిస్టు పాలన సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాస్తిక కేంద్రం సంచాలకులు నియంత, త్రిపురనేని స్మారక కమిటీ అధ్యక్షులు పూర్ణెందు మౌళి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కోశాధికారి అర్.పిచ్చయ్య, ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి మందగళ్ళ సాయికుమార్, యూనివర్స్, కొడాలి రవిబాబు, అరుణాచలం, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తంబి తిరునాళ్ల మహోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

నిలిచారని కొనియాడారు. పూజానంతరం, రెవరెండ్ ఫాదర్ సుధాకర్ లారెన్స్ మాట్లాడుతూ తంబి 78వ వర్ధంతి మహోత్సవాలు ఘనంగా జరగడానికి కృషి చేసిన వారందరికీ హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అవుటపల్లి గురువులు, ప్రొవిన్షియల్, ఫాదర్ కరుణాకర్ కాసు, ఇతర కపూచిన్ గురువులు పాల్గొన్నారు. పూజలో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కపూచిన్ సభ పెద్దలు, పెదావుటపల్లిలోని గురువులను ఘనంగా సన్మానించారు.

కో'ఢీ'

- యథేచ్ఛగా కోడి పందేలు, జూద క్రీడలు
- పేకాట శిబిరం వద్ద వ్యక్తి హత్య
- కుర్చీలతో పందెం రాయుళ్ల కుమ్ములాట
- చేతులుమారిన నగదు రూ. 650 కోట్లు
- ఏరులైపారిన మద్యం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సంక్రాంతి సంస్కృతీ సంప్రదాయ ముసుగులో కష్ణా, గుంటూరు జిల్లాల్లో మూడు రోజులపాటు కోడి పందేలు యథేచ్ఛగా సాగాయి. రెండు జిల్లాల పరిధిలో రూ.650 కోట్లకుపైగా చేతులు మారినట్లు అంచనా. విజయవాడ సమీపంలోని గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో అత్యధికంగా రూ.200 కోట్ల వరకు చేతులు మారాయి. కృష్ణాజిల్లాలోని 25 మండలాల్లోనూ 70కుపైగా బరులు, పేకాట శిబిరాలు నిర్వహించారు. రూ.350 కోట్లకుపైగా చేతులు మారాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలోన్లూ రూ.300 కోట్లకుపైగా పందేలు సాగినట్లు అంచనా. అధికార పార్టీ నేతల ఒత్తిడికి పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కోడిపందేల బరులు, జూద శిబిరాల వద్ద మద్యం ఏరులై పారింది. అంతేగాక అవనిగడ్డలో పేకాట శిబిరం వద్ద ఓ వ్యక్తిని పాతకక్షల నేపథ్యంలో ప్రత్యర్థులు హత్యచేశారు. గన్నవరం మండలం ముస్తాబాదలో జూదరుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. తిరువూరుల్లో ఘర్షణ జరిగింది.

రూ. 650 కోట్లకుపైగా పందేలు

బాపులపాడు మండలం అంపాపురం వద్ద నిర్వహించిన కోడి పందేలు బరి, జూద శిబిరాలపై కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా నేతృత్వంలో ఈనెల 14న పోలీసులు దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారంతో కోడిపందేలు, జూద శిబిరాన్ని ఖాళీ చేసిన నిర్వాహకులు 15,16 తేదీల్లో తిరిగి విచ్చలవిడిగా వాటిని నిర్వహించారు. ఇక్కడ రూ.50 కోట్లకుపైగా చేతులుమారాయి. గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 20 చోట్ల కోడి పందేల బరులు, పేకాట శిబిరాలు సాగాయి. అత్యధికంగా ఈ నియోజకవర్గంలోనే రూ. 100 కోట్లకుపైగా చేతులు మారినట్లు అంచనా. అవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల మండలం కొడాలి జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలోని ఏర్పాటు చేసిన శిబిరంపైన ఒకరోజు ముందుగానే పోలీసులు దాడులు నిర్వహించారు. అయితే పోలీసులు దాడి చేసిన ప్రాంతంలోనే తిరిగి రెండు రోజులపాటు కోడి పందేలు, జూద క్రీడలను పెద్దఎత్తున నిర్వహించారు. ఈ మండలంలోని లంకపల్లి, పాపవినాశనం గ్రామాల్లోనూ పందేలు వేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని అవనిగడ్డతోపాటు నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం, పెదపాలెం గ్యాస్ కంపెనీ, సంగమేశ్వరం, ఎదురుమొండి దీవుల్లో పందేలు నిర్వహించారు. చల్లపల్లి మండలం వెలువోలు, మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి-వెంకటాపురం సమీపంలో, కోడూరు మండలం కోడూరు తదితర ప్రాంతాల్లో జోరుగా కోడిపందేలు, జూద క్రీడలు సాగాయి. ఈ నియోజకవర్గంలో మూడు రోజుల్లో రూ.20 కోట్లకుపైగా చేతులుమారాయి.

గుడివాడలో

గుడివాడ నియోజకవర్గంలో ఈ ఏడాది జూద క్రీడలు, పందేలు జోరుగా సాగాయి. గుడివాడ కె కన్వెన్షన్ హాలు సమీపంలోనూ, బైపాస్‌రోడ్డు, మల్లాయిపాలెం గ్రామంలో, నందివాడ మండలం నందివాడ, పోలుకొండ, పుటగంట, గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు, వేమవరం, కూరాడ, డోకిపర్రు, కవుతవరం తదితర గ్రామాల్లో మూడు రోజుల్లో 80 కోట్లకుపైగా చేతులుమారాయి. పెనమలూరు నియోజకవర్గంలో యనమలకుదురు, చోడవరం, పోరంకి, గంగూరు, కంకిపాడు మండలం కంకిపాడు, ఈడ్పుగల్లు, ఉప్పులూరు, గొడవర్రుతోపాటు ఉయ్యూరు మండడంలో రూ.100 కోట్లు, పామర్రు నియోజకర్గంలోని పామర్రు, అడ్డాడ, వీరంకిలాకు, కళ్లంవారిపాలెం, గరికపర్రు, భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు, రొయ్యూరు, వెంట్రప్రగడ, మొవ్వ, భట్లపెనుమర్రు, పెదసనగల్లు, మొవ్వ, యలకుర్రు, కాజ గ్రామాల్లో రూ.10 కోట్లు, బందరు మండలం మేకావానిపాలెం, రుద్రవరం, చిలకలపూడి గ్రామాలతోపాటు బందరు నగరం సమీపంలోని మాచవరం వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో రూ.20 కోట్ల వరకు చేతులు మారాయి. పెడన నియోజకవర్గంలోని పెడన పల్లోటి స్కూల్, పెడన పోలీస్ స్టేషన్, పెనుమల్లి, ఎస్‌విపల్లి, గూడూరు మండలం పోసినవారిపాలెం, కప్పలదొడ్డి, గూడూరు, శారదాపేట, కంకటాల తదితర ప్రాంతాల్లో పందేలు జరిగాయి. బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేట, బంటుమిల్లి, తుమ్మిడి, పెందుర్రు, ఆర్తమూరు, కృత్తివెన్ను మండలంలోని పలు గ్రామాల్లో పందేలు వేశారు. ఆయా ప్రాంతాల్లో రూ.20 కోట్ల వరకు చేతులు మారాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం తదితర నియోజకవర్గాల్లో పెద్దఎత్తున సాగిన కోడి పందేల్లో రూ.300 కోట్ల వరకు చేతులు మారినట్లు అంచనా.

గిఫ్ట్‌గా కారు !

గొడవర్రులో అత్యధికంగా కోడి పందేలు గెలిచిన వ్యక్తికి నిర్వాహకులు కారును గిఫ్ట్‌గా అందించారు. ఒక్కో పందెం రూ.2.5 లక్షలకు నిర్వహించారు. మొత్తం 15 వరకూ పందేలు వేశ్శారు. మైలవరం మండలం వెల్లటూరుకు చెందిన మధు ఎనిమిది పందేలు గెలిచి కారుబహుమతిగా పొందినట్లు చర్చ జరుగుతోంది.

315 కేసులు నమోదు

ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకు కోడిపందేలు, పేకాట శిబిరాలపై పెద్దఎత్తున దాడులు నిర్వహించినట్లు కృష్ణాజిల్లా ఎస్‌పి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 1005 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.7,34,930 నగదును స్వాధీనం చేసుకుని వారిపై 319 కేసులు నమోదు చేసినట్లు పేర్కొంది.

విధి నిర్వహణలో మున్సిపల్ కార్మికుడు మృతి

న్యాయం కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన కార్మికుల ఆందోళన

అధికారుల హామీతో విరమణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విధి నిర్వహణలో ఉండి రోడ్లు శుభ్రం చేస్తుండగా వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విజయవాడ నగరపాలక సంస్థ కార్మికుడు గణేష్ సోమవారం తెల్లవారుజామున మరణించాడు. గణేష్ పశువుల ఆస్పత్రి సమీపంలోని నేతాజీ బ్రిడ్జి వద్ద విధి నిర్వహణలో ఉండగా కొద్ది రోజుల క్రితం ప్రైవేటు వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు.

ఈఘటనలో మరణించిన పారిశుధ్య కార్మికుడు గణేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, ఇల్లు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు, కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నేతలు సిహెచ్.బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, ఎం.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చిచెప్పారు. రెండు గంటలపాటు ఆందోళన జరిగిన అనంతరం అక్కడికి వచ్చిన మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, హెల్త్ ఆఫీసర్ ఇక్బాల్ తదితరులు కార్మిక నేతలతో చర్చించారు. గణేష్ కుటుంబానికి తక్షణమే రూ.5 లక్షలు, కౌన్సిల్‌లో తీర్మానించి మరో రూ.5 లక్షలు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఆయన కుటుంబానికి ఇల్లు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమపై పని ఒత్తిడి బాగా పెరిగిందని, భద్రత, రక్షణ లేకుండా పోయాయని, తెల్లవారుజామున వీధి దీపాలు లేక మంచులో, చీకటిలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, మస్తర్ సమయం మార్చాలని కోరారు. మహిళా కార్మికులతో ట్రాక్టర్లపై పనిచేయించడం సరికాదన్నారు. అనారోగ్యంతో ఉన్నా సెలవులు కూడా ఇవ్వటం లేదని వాపోయారు. విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినా వైద్య సౌకర్యం అందడం లేదని, కనీసం సెలవులు కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం తగినంత ఇవ్వకుండా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. సిఐటియు నేతలు బాబురావు, కాశీనాథ్ మాట్లాడుతూ గత రెండేళ్లలో జరిగిన ప్రమాదాల్లో విధి నిర్వహణలో ఉన్న 15 మంది మున్సిపల్ కార్మికులు మరణించారని తెలిపారు. నగరపాలక సంస్థ పాలకపక్షం కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. కార్మికులు చనిపోయినా ప్రజాప్రతినిధులు కనీసం పరామర్శకు కూడా రాకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులపై వేధింపులు పెరిగాయన్నారు. కార్మిక చట్టాలను సైతం నగరపాలక సంస్థ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం విచారకరమని వివరించారు. అధికారుల హామీతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈకార్యక్రమంలో తిరుపతమ్మ, కష్ణవేణి, పద్మ,సీత తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు, నేతలు

ఉమ్రా యాత్ర నుంచి స్వదేశం చేరుకున్న వక్ఫ్‌బోర్డ్ చైర్మన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ వి.ఖాదర్ బాషా ఉమ్రా యత్రాను ముగించుకుని సోమవరం స్వదేశానికి చేరుకున్నారు. ఉమ్రా యాత్రలో లభించే అధ్యాత్మిక బహుమతులు జంజం నీరు, అరుదైన వెరైటీ ఖర్జురాలను రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ సలహాదారులు సజ్జల రామకష్ణ రెడ్డికి అందజేశారు.

సిఐ భార్య ఆత్మహత్య

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పటమటలో నివాసం ఉంటున్న సిఐడి సిఐ చంద్రశేఖర్ భార్య జ్యోతి (34) సోమవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆమెకు భర్త చంద్రశేఖర్‌తోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మధ్యాహ్నం సిఐ ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయంలో ఆమె ఉరివేసుకున్నట్లు సమాచారం. మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పటమట పోలీసులు ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

రూ.కోట్లలో కోడిపందేలు

అంపాపురంలో పెద్దఎత్తున జూదం : ఏరులై పారిన మద్యం

అంపాపురంలో కోడిపందేలు జరుగుతున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం

సంక్రాంతి పేరుతో గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడరూరల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో భారీగా కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహించారు.కోట్ల రూపాయలు చేతులు మారాయి. పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడలేదు. ముఖ్యంగా అంపాపురంలో జూదగాళ్లు, పందాల రాయుళ్లు మూడు రోజుల పాటు జోరుగా కోడి పందాలు, పెద్ద ఎత్తున పేకాట, కోత ముక్క పెద్ద బజార్ వంటి జూదాలు నిర్వహించారు. వేల సంఖ్యలో జూదరులు పాల్గొని బెట్టింగులు కాశారు. కోడి పుంజులకు కత్తులు కట్టి పందేలు వేయడంతో నేల నెత్తురోడింది.ఎస్పీ ఒకరోజు తమ సిబ్బందితో దాడి చేసి సరిపెట్టారు. సంక్రాతి పండుగ మూడు రోజుల్లో సుమారు రూ.50 కోట్లు చేతులు మారాయని జూదరులు అనుకోవటం కొసమెరుపు. కొందరు మోసగాళ్లు కోతముక్క పేరుతో అమాయకుల నుండి డబ్బులు భారీగానే దండుకున్నారని సమాచారం. హైదరాబాద్, నంద్యాల, కడప ఏరియా నుంచి పేకాటలో మాయ చేయగలిగిన మాఫియా ముఠాను, ప్రొఫెషనలిస్టులను ఇక్కడ దింపి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని విమర్శలు బలంగా ఉన్నాయి. సొమ్ము పోగొట్టుకున్న వారంతా బాధగా ఇళ్లకు వెళ్లారు. జూదం నిర్వాహకులు జామకాయలు అమ్ముకునే వారి నుంచి సోడాలు, బిర్యానీ, మద్యం అమ్మే వాళ్ల నుంచి డబ్బులు వసూలు చేశారు. పేకాట, కోడిపందేలు, గుండాట వంటి ఆటలు పెట్టినందుకు రోజుకు రూ.5 వేల నుంచి రూ. 5లక్షలు వరకు ఆట స్థాయిని బట్టి వేలం పెట్టి వసూలు చేశారని సమాచాం. ఆ సొమ్మే రూ.10 కోట్లు దాకా ఉంటుందని జూదరులు బహిరంగంగా చెబుతున్నారు. కారుకు రూ.100 బైకుకు రూ.50 వసూలు చేశారంటే దోపిడీ ఏవిధంగా సాగిందో తెలుస్తోంది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పోగేసిన సొమ్ములో.. సహకరించిన వారికి తలాకాస్తా పంచారని చెబుతున్నారు. ఈసారి పేకాట కోసు నిర్వాహకులు జేబులు నింపుకున్నారని జూదరులు చర్చించుకుంటున్నారు. అంపాపురంలో పేకాట, జూదం మొత్తాన్ని ఒక వ్యక్తి సింగల్ హ్యాండ్‌తో నడిపించాడని చెబుతున్నారు. మొత్తం డబ్బంతా అతనే పోగేసి కార్లలో అపార్ట్మెంట్లకు తరలించినట్లుగా చెప్తున్నారు. జూదానికి సహకరించినందుకుగాను పోలీసులకు పెద్ద మొత్తంలో ముట్ట చెప్పారని ఆరోపణలు ఉన్నాయి. విచిత్రం ఏమంటే ఈసారి నియోజకవర్గంలోని గ్రామీణ స్థాయిలో పెట్టిన పేకాట, కోడి పందాలు శిబిరాలకు సైతం లక్షల రూపాయలు పోలీస్ టాక్స్ కట్టాల్సి వచ్చిందని నిర్వాహకులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. పలుచోట్ల పేకాట శిభిరంలో ఏర్పడిన వివాదం గొడవకు దారి తీయడంతో జూదరులు గొడవలు పడ్డారు. నిర్వాహకులు వారిని సర్దుబాటు చేసి పంపేశారు.

ఏరులై పారిన మద్యం

కోడి పందేల శిబిరాల వద్ద మద్యం పాయింట్లు ఏర్పాటు చేశారు. పందెలు, కోతముక్కల పాల్గొన్న వారిలో అధిక శాతం మంది మద్యం తాగి చిందులు వేశారు. వైన్ షాపుల నుండి భారీగా మద్యాన్ని తీసుకెళ్లి బెల్టుషాపులు పెట్టి మరీ విక్రయించారు. మూడు రోజుల్లో రూ.3 లక్షల నుంచి రూ.10లక్షల వరకు మద్యం విక్రయాలు చేసినట్లుగా చెబుతున్నారు. కోడి పెందెలు, పేకాటలో గెలుపొందిన వారంతా స్నేహితులతో కలిసి మందుకొట్టి హడావుడి చేశారు. బిరియాని పాయింట్లు కూడా పెట్టడంతో మందు బాబులకు అనుకూలంగా మారింది. పందేల శిబిరాలు ఈసారి షాపుల్లోని కొందరికి కలిసొచ్చినట్లయింది. అక్కడ బెల్టు షాపులు పెట్టి లక్షల్లో మద్యం విక్రయాలు చేశారని చెబుతున్నారు.

పత్తాలేని పోలీసులు

జూదం, కోడిపందేలు పెద్ద ఎత్తున సాగినా పోలీసులు పత్తాలేరని, అధికారులు ప్రేక్షక పాత్ర వహించారని ప్రజలు విమర్శిస్తున్నారు. రాజకీయ ఒత్తిడి వల్ల జూదం కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదని అంటున్నారు. రెండు రోజుల ముందు జూదాలు ఆడితే కేసులు పెడతామని జైలుకు పంపుతామని హెచ్చరించిన పోలీసు అధికారులు పండుగ మూడో రోజులు కనిపించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, ఎందుకు రాలేదనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మారింది. విచిత్రం ఏమంటే ఆ మూడు రోజులు పోలీసు అధికారుల ఫోను నంబర్లు పని చేయలేదు. దీంతో పోలీసులు ఇటువైపు రారనీ, జూదరులు భయపడకుండా ఆడుకోవాలని మైకులో చెప్పడం గమనార్హం. ఈసారి కొంతమంది పోలీసు అధికారులు

గుండాట శిబిరంలో జోరుగా పందేలు

గతేడాది ఇచ్చిన దానికంటే రెట్టింపు టార్గెట్ పెట్టి సొమ్ము వసూలు చేశారని ఆరోపణలు రాజకీయ నాయకుల నుండి వినిపిస్తున్నాయి. ఈ ఏడాది పోలీసుల పంట పండిందనే వాదన లేకపోలేదు.

ముగిసిన జాతీయస్థాయి ఎండ్ల బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-గుడివాడ

సంక్రాంతి సందర్భంగా ఎన్టీఆర్ టు వైఎస్సార్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను జిల్లా ఎస్పి జాషువా దంపతులు. ఆదివారం తిలకించారు. సీనియర్ విభాగంలో జరుగుతున్న ఎడ్ల పోటీలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)తో కలిసి ప్రారంభించారు. ఎడ్ల పోటీల్లో పాల్గొన్న పోటీదారులకు జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కుటుంబంతో కలిసి ఎడ్ల పోటీలను చూడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిరోజూ విధి నిర్వహణలో అలసిపోయే తమకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి ఎడ్ల సంపద మన ఆంధ్ర రాష్ట్రంలో ఉండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి సత్యానందం, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురనేని రామస్వామి 136వ జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

అంగలూరు గ్రామంలో కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి 136వ జయంతి, 80వ వర్థంతి వేడుకల్ని ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. పంచాయతీ కూడలిలోని రామస్వామి విగ్రహానికి సర్పంచ్ మేడిపల్లి

త్రిపురనేని రామస్వామి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి.రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు బొర్రా ధనకోటేశ్వరరావు, చిన్నా, వార్డు సభ్యులు మహేష్ నివాళు లర్పించారు. అనంతరం త్రిపురనేని సురేష్ మాట్లాడుతూ అంగలూరులో జన్మించిన రామస్వామి విప్లవ గేయాలు, రచనలుతో దేశ ప్రజలను మేల్కొలిపేందుకు కృషిచేశారన్నారు. ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. గుడివాడలోని కవిరాజు సాహితీ విహారాన్ని పునరుద్ధరించాలని కోరారు. యంగ్ ఆర్ట్స్ ప్రతినిధి త్రిపురనేని హితేష్ మాట్లాడుతూ కవిరాజు జయంతిని ఏటేటా నిర్వహిస్తున్నామన్నారు. ఆయన సాహిత్యంపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తూ ఆయన చరిత్రని నేటి తరానికి తెలిసేలా కార్యక్రమలు నిర్వహిస్తున్నామన్నారు.

ఆధార్ అప్‌డేట్‌కు అవస్థలు

13 ప్రయత్నాల్లోనూ విఫలం

ప్రజాశక్తి-ఉయ్యూరు

గత 3 సంవత్సరాలుగా ఆధార్ నమోదు కేంద్రాల చుట్టూ
ఉయ్యూరుకు చెందిన మహమ్మద్ ఖనీజ్ ఫాతిమా ప్రదక్షిణలు చేస్తున్నారు. 13 సార్లు అప్డేట్ చేసినా, అప్డేట్ కాని ఆధార్ కార్డు. నెం. 298857514884 కావటం లేదు. ఉయ్యూరు నగరపంచాయతీ, సచివాలయం-10 ఆధార్ నమోదు అధికారికి

చర్యలకు కలెక్టర్ పి. రంజిత్ భాషా, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు ఆదేశాలు ఇచ్చారు. అయినా అప్డేట్ కావటం లేదు. 2011లో ఆధార్ కార్డు కోసం ఆమె దరఖాస్తు చేశారు. అప్డేట్ కోసం గత 3 సంవత్సరాలుగా 13 సార్లుగా ఆధార్ నమోదు కేంద్రాల్లో ఎన్రోల్మెంట్ చేసుకున్నప్పటికీ యు ఐ డి ఎ ఐ అధికారులు తిరస్కరిస్తున్నారు. స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదును ఈనెల తొమ్మిదో తేదీన ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ సహకారంతో గత 13 సార్లుగా తన ఆధార్ కార్డు అప్డేట్ కాకుండా తిరస్కరింపబడుతున్న విషయాన్ని ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, బందరు డిఎల్‌డిఓ స్వయంగా మహమ్మద్ ఖనీజ్ ఫాతిమా ఆధార్ కార్డు అప్డేటు పరిశీలించారు. మహమ్మద్ ఖనీజ్ ఫాతిమా ఆధార్‌కు వేరొకరి వేలిముద్రలు లింక్ కావడంతో ఆధార్ తిరస్కారానికి గురవుతున్న విషయాన్ని గుర్తించారు. మహమ్మద్ ఖనీజ్ ఫాతిమా ఆధార్ నెం. 29885751 4884ను రద్దుపరిచి, కొత్త ఆధార్‌కు ఎన్రోల్మెంట్ చేయాల్సిందిగా ఉయ్యూరు సచివాలయం-10 పరిధిలో ఆధార్ నమోదు అధికారి ఎస్.సురేష్‌బాబును జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు ఫాతిమా ఆధార్ను రద్దు పరుస్తూ, కొత్త ఆధార్ కోసం ఆధార్ నమోదు అధికారి ఎస్.సురేష్ బాబు యుఐడిఏఐ అధికారులకు రిక్వెస్ట్ పంపారు.

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-చల్లపల్లి

సంక్రాంతి సందర్భంగా స్థానిక ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, సీనియర్ వాలీబాల్ ప్లేయర్లు జీవన్వీ ప్రసాద్, యర్రంశెట్టి సుబ్బారావు, శివకుమార్, నెహ్రూ, పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా, జిల్లా నలుమూలల నుంచి వాలీబాల్ క్రీడాకారులు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. విజేతగా నిలిచిన మచిలీపట్నం జట్టుకు కళాశాల పీఈటీ గొర్రెపాటి శ్రీనివాసరావు రూ.10వేలు అందచేశారు. రన్నర్‌గా నిలిచిన అవనిగడ్డ జట్టుకు నిర్వాహకులు, మిలిటరీ ఉద్యోగి పుచ్చగడ్డకు చెందిన జీఎన్వీ ప్రసాద్ రూ.8వేలు అందచేశారు. మూడో స్థానంలో నిలిచిన చల్లపల్లి ఏ జట్టుకు అవనిగడ్డ ప్రముఖులు, 99టీవీ కృష్ణాజిల్లా బ్యూరో గరికిపాటి సాంబశివరావు రూ.5వేలు బహుమతి తన తల్లిదండ్రులు గరికిపాటి వెంకటేశ్వరరావు - హనుమల పేరిట అందచేశారు. నాలుగో స్థానంలో నిలిచిన చల్లపల్లి-బీ జట్టుకు పీఈటీ పిచ్చేశ్వరరావు రూ.3వేలు అందచేశారు. ఐదో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జట్టుకు జీ.వెంకటేశ్వరరావు రూ. 2 వేలు నగదు బహుమతులు అందచేశారు. ఉత్తమ క్రీడాకారులు అమీర్ బాబు, హనుమంతులకు యర్రంశెట్టి సుబ్బారావు రూ.1,116 చొప్పున అందచేశారు.సీఐ బీ. భీమేశ్వర రవికుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు అందచేశారు.కళాశాల విశ్రాంత ఉద్యోగి, వాలీబాల్ స్టేట్ ప్లేయర్ మత్తి నాగమల్లేశ్వరరావు ఈ పోటీలను ప్రారంభించారు. పీఈటీలు, సీనియర్ వాలీబాల్ ప్లేయర్లు పోటీలు పర్యవేక్షించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిఐ భీమేశ్వరరవికుమార్

తేలప్రోలులో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలంలోని తేలపోలు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం జరిగింది. 14 జట్లుగా వాలీబాల్ ఆటల పోటీల్లో పాల్గొన్నాయి. ఆత్కూరు సబ్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్, ఉంగుటూరు ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు ముఖ్య అతిథులుగా హాజరై ఈ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం కల్గుతుందన్నారు. ఎస్సై సత్యశ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనలకు బానిసకాకుండా సన్మార్గంలో పయనించటానికి ఇలాంటి క్రీడాపోటీలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి బాష, కార్యదర్శి కృపాకుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు రాజేంద్రరెడ్డి పర్యవేక్షించారు.

పలువురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కార్యకర్తలకు టిడిపి ఎల్లవేళలా అండగా వుంటుందని రాష్ట్ర నాయకులు నాగుల్‌మీరా అన్నారు. 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ డివిజన్‌కు చెందిన రెండు కుటుంబాల వారికి రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా అందజేశారు. రమణ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న నెర్జి పోలయ్యకు రూ.10 వేలు, నాయకులు ఎస్‌కె.నాగూర్ బావ ఇమాం సాహెబ్ మృతిచెందిన కారణంగా ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.ఖాజా, నెర్జి రామారావు, బర్ల అప్పలనాయుడు, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, కోనా పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో గోపూజ

ప్రజాశక్తి-వన్‌టౌన్: కనుమ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం దుర్గగుడి కొండపైన ఉన్న గోశాల వద్ద ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొని గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, వేద పండితులు చింతపల్లి ఆంజనేయ ఘనపాటి, ఆర్.వి.ఎస్ యాజులు, చిట్టి చంద్రశేఖర శర్మ, అర్చకులు, సహాయ కార్య నిర్వాహణాధికారి ఎన్. రమేష్ పాల్గొన్నారు.

కారు ప్రమాదంపై విచారించాలి : ఆకుల

ప్రజాశక్తి-భవానీపురం

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు ఎంపి మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులు సంక్రాంతి పండుగ సందర్భంగా బంధువుల ఇంటికి పుంగనూరు నుండి వీరబల్లి వెళ్తూ ఉండగా ఎదురుగా వచ్చి కారు ఢీకొన్న సంఘటనపై విచారణ జరిపించాలని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర ఉందేమో అనే అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు.

18న అన్నదానం

ప్రజాశక్తి-భవానీపురం

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా నందమూరి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ భవానీపురంలోని గాంధీ బొమ్మ రోడ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ శాసనసభ్యులు జలీల్‌ఖాన్ తదితర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.

నేడు భాస్కరరావు వర్ధంతి సభ

ప్రజాశక్తి-భవానీపురం: సిపిఎం సీనియర్ నాయకులు కుండనాల భాస్కరరావు 18వ వర్ధంతిని పురస్కరించుకుని విద్యాధరపురం మర్రిచెట్టు సెంటర్‌లో సభ నిర్వహించనున్నట్లు ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషమణి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు జరిగే సభలో సంక్రాంతి ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబురావు పాల్గొంటారని తెలిపారు.

యథేచ్ఛగా గ్యాంబ్లింగ్, కోడిపందేలు

బరులవైపు కన్నెత్తి చూడని పోలీసు, రెవెన్యూ సిబ్బంది

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో కోడి పందేలు మూడు రోజులు పాట యథేచ్ఛగా సాగాయి. మండలంలోని గండేపల్లి వద్ద మామిడి తోటల్లో, కీసర గండేపల్లి గ్రామాల వరిధిలో పొలిమేరలో ఏర్పాటు చేసిన బరి వద్ద పందెం రాయుళ్లతో తిరునాళ్లను తలపించింది. బరుల నిర్వాహకులు అధికార పార్టీ నాయకులే కావడంతో వారి దందాకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. గండేపల్లిలో బరి వద్ద క్యాసినోకు మించిన పేకాట, కోతముక్క, లోనాబయటా లాంటి గ్యాంబ్లింగ్ పెద్ద ఎత్తున సాగింది. కొద్ది నిమిషాల్లోనే గ్యాంబ్లింగ్‌లో వేలకు వేలు పోగొట్టుకున్న బాధితులు లబోదిబోమన్నారు. ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి ఉండటాన్ని గమనించిన గ్యాంబ్లింగ్ నిర్వాహకులు అమాయకులను మోసం చేసి లక్ష రూపాయలకు పైగా దోచుకున్నారు. కొద్ది సేపటి తర్వాత మేలుకున్న బాధితులు మోసం చేశారని నిర్వాహకులను నిలదీశారు. దీంతో గ్యాంబ్లింగ్ నిర్వాహకులు మూకుమ్మడిగా దాడి చేసినట్లు బాధిత బంధువులు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా బరుల వైపు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కన్నెత్తి చూడలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో రూ.3 కోట్ల వరకు చేతులు మారినట్లు సమాచారం.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శాంతినగర్, తొరగుంటపాలెం, బాయ్స్ హైస్కూల్ సమీపంలోని సత్యనారాయణపురం, తిరుమలగిరి, షేర్‌మహమ్మద్‌పేట, అనుమంచిపల్లి, బూదవాడ గ్రామాల్లో కోడిపందేలు, పేకాట, గుండ్లాట జోరుగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పందెం రాయుళ్లు తరలివచ్చారు.

ఎపి డెయిరీ అభివృద్ధికి వేమా కృషి ఎనలేనిది : సామినేని

ప్రజాశక్తి-కంచికచర్ల: ఎపి డెయిరీ, విజయ డెయిరీ అభివృద్ధికి వేమా రాఘవరావు చేసిన కృషి ఎనలేనిదని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. కంచికచర్లకు చెందిన ఏపీ డెయిరీ మాజీ ఎండి వేమా రాఘవరావు సంస్మరణ సభ సోమవారం స్థానిక ఓసి క్లబ్ లో జరిగింది. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కంచికచర్లకు చెందిన రాఘవరావు ఉన్నత చదువులు చదివి ఎపి డెయిరీ ఎండిగా ఉన్నత స్థాయికి చేరుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మల్లెల పుల్లయ్యబాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కాలవ పెదబాబు, వైసిపి నాయకులు కాలవ వాసుదేవరావు, జనార్ధన్ రావు, నంబురి పెదబాబు పాల్గొన్నారు. రాఘవరావు చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ అధ్యక్షుడు నన్నపనేని లక్ష్మీనారాయణ, గుత్తా రత్నం, వేమా వెంకట్రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ముగిసిన ఉత్తర సర్కారు బాప్టిస్టు మహాసభలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని బాడవపేటలోని బాపిస్టు చర్చిలో గత మూడ రోజుల నుండి జరుగుతున్న ఉత్తర సర్కారు బాప్టిస్టు సంఘం 68వ మహాసభలు సోమవారంతో ఘనంగా ముగిశాయని కన్వెన్షన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్ ఆఫ్ నార్తెన్ సర్కార్‌ఎస జనరల్ సెక్రటరీ మట్టా వినోద్ కుమార్ తెలిపారు. ఈమహాసభలకు ఏడు జిల్లాల చర్చిల రాయబారులు, సంఘ కాపరులు, హాజరయ్యారని తెలిపారు. ఫాస్టస యస్.డేవిడ్‌రాజు, రెవరెంట్ ఆర్.వై.దాస్ మాట్లాడుతూ సంస్థలో ఉన్న లోటుపాట్లను సరిచేసి అభివృద్ధికోసం తమ సహాయ సహకారాలను అన్ని వేళలా అందిస్తామన్నారు. ఈసందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. ప్రెసిడెంట్‌గా ఎం.జె.స్టీవెన్సన్, సెక్రటరీ కన్వీర్‌గరనా యం.అశోక్‌కుమార్, ట్రస్టు ఛైర్మన్‌గా యం.ప్రవీణ్, ట్రస్టు సెక్రటరీగా యం.ప్రభాత్‌కుమార్, అటార్నీగా వి.ఫత్తేదార్, ట్రెజరర్‌గా వి.రాజు, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, యూత్ జనరల్ సెక్రటరీగా యం.వినోద్‌కుమార్ ఎన్నికయ్యారు.

మధుర జ్ఞాపకాలతో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-తిరువూరు

ప్రతిఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. చదువుకునే రోజులు, చేసిన అల్లరి అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తుచేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు. పాఠశాలలో 1992-93 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సంక్రాంతి పండుగ రోజున పాఠశాల ఆవరణలో జరిగింది. 30 సంవత్సరాల తరువాత కలుసుకున్న వాళ్లు ఒకరినొకరు గుర్తుపట్టకపోవడంతో అరే... నేను రా అంటూ అప్పుడు చేసిన మధురానుభూతిని తెలియజేసి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆనందంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వికలాంగులుగా ఉన్న స్నేహితుడు జిల్లా రామకృష్ణకు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. తోటి స్నేహితులు ఎవరైనా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఆత్మీయ కలయిక విజయవంత కావటానికి విశేష కృషి చేసిన గాజుల ప్రసాద్, లింగారెడ్డి, గుర్నాధం, రెడ్డి కొండలరావు, సత్యనారాయణలకు ప్రత్యేక అభినందలు సహచర మిత్రులు తెలిపారు.

ఘనంగా గోదాదేవి రంగనాథస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకుల రత్నమాచార్యులు ఆధ్వర్యంలో సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ లింగ పెళ్లి అప్పారావు సెక్రెటరీ మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాస్ పర్యవేక్షణలో గోదాదేవి రంగనాథస్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న జెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సోమవారం టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ హాజరై బ్యాటింగ్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గుంటూరు జిల్లా అచ్చంపేటకు చెందిన పుష్ప 11, ఎన్టీఆర్ జిల్లా కంచిచర్లకు చెందిన కెసిఎల్ రాక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ను దగ్గరుండి వీక్షించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, బొందుల బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల కేంద్రం మార్పును వ్యతిరేకిస్తూ చేపట్టిన దీక్షలు 32వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం దీక్షలో గడ్డం మారతమ్మ, అద్దంకి అనిత, కోపూరు పుల్లమ్మ, మార్కాపూర్ శాంతమ్మ, గడ్డం నేలమ్మ, ఎస్‌కే జాన్‌బి, పాలపర్తి గజేంద్రమ్మ, మస్తాన్ బి, చింతకాయల నరసమ్మ తదితరులు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని వట్టికొండ చంద్రమోహన్, వట్టికొండ పార్థసారధి, ఒత్తికొండ రమేష్, కోడూరు పిచ్చేశ్వరరావు, వాసిరెడ్డి రాధాకృష్ణమూర్తి, శివాజీ తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.